మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

బొజ్జ గణపయ్యకు వీడ్కోలు

- గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు
- పేటలో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు
- ఆకట్టుకున్న అలంకరణలు, పోలీసు యంత్రాంగం మధ్య భారీ బందోబస్తు

గణేష్ నిమజ్జనోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా నారాయణపేట ప్రత్యేక గుర్తింపు ఉంది. పది రోజులపాటు నిత్య పూజలు అందుకున్న బుజ్జ గణపయ్యకు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఘనంగా వీడ్కోలు పరుకుతూ పట్టణ పురవీధుల గుండా అడుగుల భజన, కోలాటాలు, బ్యాండు వాయిద్యాలు, మధ్య యువకులు రికార్డు డ్యాన్సులు చేస్తూ ఆనందోత్సవాల మధ్య ఆడుతూ పాడుతూ శోభయాత్రగా పట్టణానికి సమీపం లోని కొండారెడ్డిపల్లి చెరువుకు నిమజ్జనానికి తరలించారు.

4

బుజ్జ గణపయ్యను నిమజ్జనం చేస్తున్న యువకులు

మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లు..

- ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు
- మటిచ్చిన్నట్లే ధరణిని బంగాళాఖాతంలో కలిపాం..
- దసరా నాటికి లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర, సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డితో కలిసి మూసాపేటలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

మహబూబ్‌నగర్ బ్యూరో, మూసాపేట, సెప్టెంబరు6,ప్రభాతవార్త: అర్హులైన ప్రతి పేద వారికి స్వంత ఇంటి కల నెరవేర్చేలా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తా మని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర,సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.శనివారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లో మూసా పేట మండల కేంద్రం లో ఉప్పరిపల్లి ప్రమీల ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం లో మంత్రులు పాల్గొని గృహ ప్రవేశం చేసి శిలాఫలకం ఆవిష్కరణ చేశారు. అనంతరం

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ఏర్పాటు చేసిన సభలో మంత్రులు మాట్లాడారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ స్వంత ఇంటి నిర్మాణం పేదోడి ఆత్మ గౌరవం,భరోసా,ధైర్యం అన్నారు.ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పేద వారి చిరకాల కోరిక చిన్న ఇల్లు నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రంలో మొదటి విడత 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు..ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున మంజూరు చేసినట్లు ఇండ్ల నిర్మాణం జరుగుతున్నట్లుతెలిపారు.దేవరకద్ర నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు, 1900 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నట్లు,100 నుండి 120 ఇండ్లు పూర్తి కావచ్చినట్లు వెల్లడించారు. ఇండ్లు పూర్తి చేసుకున్న మహిళలు సంతోషంగా ఉన్నారని, వారికి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని తెలిపారు.గత ప్రభుత్వం 10సంవత్సరం కాలంలో లక్ష నుండి లక్షా 50 వేల ఇండ్లు నిర్మించినా 10లక్షలఇండ్లు పూర్తి అయ్యేవని, -మిగతా4లో..

అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు : మంత్రి జూపల్లి

చిన్నంబావి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలు జరిగితే పూర్తి బాధ్యత అధికారులదేనని మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. శనివారం చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ.. అసలైన లబ్ధిదారులకే ఇండ్లు కేటాయించాలని రాజకీయాలక తీతంగా లబ్ధిదారుల ఎంపిక జరిగితేనే, నిరుపేదలకు న్యాయం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. చిన్నమారు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారుల లిస్టును గ్రామ ప్రజల ముందు చదివి వినిపించారు. ప్రజల ఆమోదం మేరకే లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని ఆయన గ్రామనాయకులకు, అధికారులకు సూచించారు. మండల చివరాయకట్టుకు సాగు నీటి సమస్య శాశ్వతపరిష్కారానికి వచ్చే సంవత్సరంలో సింగోటం గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింక్ కెనాల్ పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు మాజీ జెడ్పిటిసి కృష్ణప్రసాద్ యాదవ్, మాజీమార్కెట్ కమిటీచైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ బీచ్పల్లి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్‌యాదవ్, నాయకులు తేజరెడ్డి, పెద్దశాలు,తిరుమలరెడ్డి, అలిపిర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతున్నాం

- గత పాలకులు రాష్ట్రంపై 8.19 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి పోయారు
- ఇందిరమ్మ ఇంటి మంజూరులో గత పాలకుల మాదిరి ముఖం చూసి బొట్టు పెట్టలేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు6 ప్రభాతవార్త: గత పాలకులు 10 సంవత్సరాల్లో 8.19 లక్షల కోట్ల అప్పు భారం చేసి వెళ్లినప్పటికీ ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక శాసన సభ్యులు తుది మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం పైన ఇన్ని అప్పులు ఉన్నా ప్రతి నెల చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల వలె

నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు పట్టు వస్త్రాలు అందజేస్తున్న దృశ్యం

ముందుకు తీసుకువెళుతున్నామని, అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండరు, రూ. 21 వేల కోట్లతో రెండు లక్షల రూపాయలవరకు రైతు రుణమాఫీ, గత ప్రభుత్వం సంవత్సరానికి ఎకరాకు10వేల చొప్పున రైతుభరోసా ఇస్తే ఈ ప్రభుత్వం 12 వేల చొప్పున ఇచ్చిందన్నారు.గత పాలకులు పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లుఇస్తామని చెప్పిమాట నిలబెట్టుకోలేదని, కనీసం సంవత్సరానికి 2 లక్షల ఇల్లు కట్టిన ఐదు సంవత్సరాల్లో -మిగతా4లో..

పేదల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో పేద ప్రజల అభ్యున్నతికి పెద్దపీట : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

గద్వాల టౌన్ సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల అభ్యున్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం గద్వాల పట్టణ సమీ పంలోని దౌదర్పల్లి దగ్గర నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇళ్ళను మంత్రులు జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ బిఎంసంతోష్ చేతులమీదుగా గృహప్ర వేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నట్లుతెలిపారు.గత పది

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి

సంవత్సరాలలో నిరుపేదలకు ఇల్లు కట్టించాలని తపన ఆనాటి ప్రభుత్వానికి లేదని ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా -మిగతా4లో..

గండీడ్ మండల కేంద్రంలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు

యూరియా కోసం రైతుల రాస్తారోకో

గండీడ్ సెప్టెంబర్6, ప్రభాతవార్త: రైతులకు యూరియా కొరత తీర్చాలని పలు గ్రామాల రైతులు శనివారం గండీడ్ మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. దీంతో కొద్దిసేపు రోడ్డుపై వాహనాలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ప్రభుత్వం యూరియాను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. పలువురు కాంగ్రెస్ నాయకులు యూరియా వస్తుంది రైతులు ధర్నా చేయవద్దని రైతులకు సముదాయించే ప్రయత్నం చేశారు.

అక్రమంగా తరలిస్తున్న యూరియా పట్టివేత

ఫర్టిలైజర్ షాపులో తనిఖీలు చేస్తున్న అధికారులు

నవాబుపేట,సెప్టెంబరు 6 ప్రభాతవార్త: సామాన్య రైతుల కడుపు కొట్టి రాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తున్న 40 బస్తాల యూరియాను మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామం నుండి లింగంపల్లికి తరలిస్తున్న బొలెరో వాహనాన్ని వెహికల్ నెంబర్‌ట్స్ టిఎస్ 24,9011 బొలెరోను రైతులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైతులు తిండి లేకుండా ఎండనక వాననక లైన్లో నిలబడి ఉంటే కూడా యూరియా దొరక లేక రైతులు ఇబ్బంది పడుతుంటే ఫర్టిలైజర్ యజమానులుఇలా అక్రమంగా రైతుల కడుపు కొడుతున్నారని అక్రమంగా తరలిస్తున్న యూరియాను అడ్డగించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. యూరియా బస్తాల వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి మండల అధికారులకు, తహసిల్దార్‌కు వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వగా శనివారంఉదయం కాకర్లపాడు గ్రామానికి చెందిన చంద్రకాంత్‌కి చెందిన నవాబుపేట మండలం కేంద్రంలో గల ఎర్రసత్యం చౌరస్తాలో లక్ష్మీ గణపతి ట్రేడర్స్‌లో అధికారులు సోదాలు నిర్వహించి విచారణ చేపట్టారు.రికార్డులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని అక్రమంగా రైతులకు చెందాల్సిన అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉపేక్షించేది లేదని దర్యాప్తు చేపట్టి నిందితునిపై చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ శ్రీనివాస్ వ్యవసాయాధికారి కృష్ణ కిషోర్ అన్నారు.

నేడు కురుమూర్తి స్వామి, ఫతేపూర్ మైసమ్మ ఆలయం మూసివేత

చిన్న చింతకుంట, నవాబుపేట సెప్టెంబరు6 ప్రభాతవార్త: నేడు పర్వతాపూర్ మైసమ్మ ఆలయం చంద్రగ్రహణం ఉండటం కారణంగా ఆదివారం మూసి వేయడం జరుగుతుందని తిరిగి సోమ వారం నుండి యధావిధిగా భక్తులు పాల్గొనవచ్చని ఆలయ కార్యనిర్వహణ అధికారి నర్సింలు చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. భక్తులు గమనించి ఆదివారం మొక్కుబడులను రద్దు చేసుకోవాల్సిందిగా భక్తులకు సూచించారు. -మిగతా4లో..

మన ట్రిపుల్ ఐటిలో మన పిల్లలు చేరాలి

- పాలమూరు బిడ్డలు ప్రయోజకులు కావాలి
- ఒక్క ఏడాది కష్టపడితే జీవితంలో ముందుకు..
- విద్యా నాణ్యత పెంచాలి
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: విద్యా నాణ్యత పెంచినప్పుడే విద్యార్థులకు మేలు జరుగుతుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నియోజక వర్గంలోని హన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలకు గౌరవ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా విషయాలపైన విద్యార్థులకు ఆసక్తి కలిగించడంతో పాటు వినూత్న బోధనా పద్ధతులను ప్రోత్సాహించాలని ఆయన సూచించారు. నియోజకవర్గం లోని ప్రతి పాఠశాలలో శతశాతం ఫలితాలు సాధించాలని అలాగే మీమీ పాఠశాలల నుంచి కనీసం ఒక్కరైనా మన మహబూబ్‌నగర్ లోని ఐఐఐటి కళాశాలలో సీటు సంపాదించాలని ఆయన చెప్పారు. మన మహబూబ్‌నగర్‌లో ఉన్న ఐఐఐటి కళాశాలలో మన పిల్లలు చేరి వారు ప్రయోజకులు అయితే మనమహబూబ్‌నగర్ ప్రతిష్ట మరింత పెరుగుతుంది అని అన్నారు. మన నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో ఐఐఐటి కళాశాలలో సీటు సాధిస్తారనే నమ్మకం విశ్వాసం

విద్యార్థితో ప్రాజెక్టు వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే యెన్నం

నాకు ఉందని, మీరు నా నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదువుకోవాలని ఆయన చెప్పారు. విద్యార్థుల పైన ఎలాంటి ఒత్తిడి లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని చెప్పారు.ఈ ఒక్క సంవత్సరం కష్టపడి ఇష్టంగా చదువుకొంటే మంచి భవిష్యత్తు ఉంటుంది అనిఆయన విద్యార్థులకు చెప్పారు. సమయాన్ని వృధా చేస్తే, నష్టపోయేది కేవలం ఒక్క సంవత్సర సమయం కాదని అది జీవితకాలం మిమ్మల్ని వెనక్కు నెట్టుతూనే ఉంటుందని హెచ్చరించారు. మీకోసమే కేవలం 16 నెలల్లోనే మన మహబూబ్‌నగర్‌లో మూడు కొత్త ఇంజనీరింగ్ కళాశాలలు తెచ్చామని అందులో ఐఐఐటి కళాశాల ఒకటి అని ఆయన చెప్పారు. మీరు -మిగతా4లో..

ప్రతి ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అంతటి గొప్పగా ఎదగాలి

విద్యార్థులకు ఉపాధ్యాయులు మనసు పెట్టి విద్యా బోధన చేయాలి : రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త: ప్రతి ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అంతటి గొప్పగా ఎదగాలని, నిరుపేద కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయుడిగా ప్రస్థానం మొదలై తన పుట్టినరోజును టీచర్స్ డేగా జరుపుకోవాలని సూచించడం ఉపాధ్యాయులకు గొప్ప గౌరవం అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి అన్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలను శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి హాజరై మాట్లాడారు.ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం అంటే ఉపాధ్యాయులకు ఇచ్చిన గౌరవమన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యను అభ్యసించే సమయంలో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని.. ఆయనకు క్షేత్రస్థాయిలో కూడా ఎన్నో ఇబ్బందులు పడి ఉన్నతంగా ఎదిగారన్నారు. విద్యావ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని అందులో

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న జి.చిన్నారెడ్డి. కలెక్టర్ ఆదర్శ్‌సురభి

భాగంగానే పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయులకు పదోన్నతులు, కొత్త టీచర్ల నియామకం అన్నారు. ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ (అంతర్జాతీయ ప్రమాణాలతో) ఏర్పాటు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నూతన విద్యా విధానం తీసుకురావడానికి ప్రభుత్వం కృషి -మిగతా4లో..

మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

పెద్దకొత్తపల్లి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: మండల కేంద్రంలో గత ఇరవై రోజులుగా ఏర్పడిన తాగునీటి కొరత గురించి మండల కేంద్రం ప్రజలు ఎన్నో మార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది. సమస్య కారణంగా సహనం కోల్పోయిన మహిళలు ఏకంగా శనివారం మధ్యాహ్నం పెద్దకొత్తపల్లి బస్టాండులో జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు.దీంతో నాగర్ కర్నూల్‌కొల్లాపూర్ మధ్య జాతీయ రహదారి పై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.మండల కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా గ్రామపంచాయతీ కామిరెడ్డి బోరును తొలగించారు. అదేవిధంగా మిషన్ భగీరథ పైప్ లైన్ రోడ్డు విస్తరణలో దెబ్బ తినడం మూలంగా ప్రజలకు తాగుడు సరఫరా గత 20 రోజులుగా నిలిచి పోయింది. దీనితో తాగునీటి కోసం ప్రజలు పలు ఇబ్బందులకు

రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న మహిళలు

గురయిసహనం కోల్పోయిన పెద్దకొత్తపల్లి గ్రామస్థులు, మహిళలు ఖాళీ బిందెలతో మండల కేంద్రం లోని జాతీయ రహదారి పై గంటపాటు రాస్తారోకో నిర్వహించారు.ఈ రాస్తారోకో కు బీఆర్ఎస్,బీజేపీ పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించి రాస్తారోకోలో పాల్గొని మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ అధికారుల -మిగతా4లో..

కన్న తండ్రిని హతమార్చిన కొడుకు..

- తండ్రిని చంపి తల లేకుండా దుందుభి వాగులో పడేసిన వైనం

దుందుభి వాగు వద్ద గాలింపు చర్యలను పరిశీలిస్తున్న సీఐ, ఎస్‌ఐ

వాగులో లభ్యమైన బాలయ్య మృతదేహం

కల్వకుర్తి, సెప్టెంబర్6 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని వాసవినగర్‌కు చెందిన బాలయ్య (70) తన సొంత కుమారుడు బీరయ్య చేతిలో హత్యకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం...బీరయ్య ఆస్తి కోసం విచక్షణారహితంగా తండ్రి బాలయ్యపై దాడి చేసిప్రాణాలు తీశాడు. అంతటితో ఆగక, తండ్రి శవాన్ని కారు డిక్కీలో వేసుకొని.. డిండిచింతపల్లి బ్రిడ్జి వద్ద పడేశాడు. బాలయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది పోలీసులకు సమాచార మిచ్చి ఫిర్యాదు చేశారు.సీఐ నాగార్జున,ఎస్సై మాధవరెడ్డిల బృందం సంఘటనాస్థలానికి చేరుకొని అక్కడి రక్తపు మరకలు, సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలించి కన్న కొడుకే బీరయ్యనే నిందితుడని పోలీసులు ధృవీక రించారు. తరువాత పోలీసులు బీరయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా శవాన్ని నదిలో పడేశానని ఒప్పుకు న్నాడు. గజఈతగాళ్లను రంగంలోకిదించి గాలింపు చేపట్టగ శుక్రవారం రాత్రి 8గంటల ప్రాంతంలో ఉప్పునుంతల మండలంలోని కొరటికల్లు గ్రామ సమీప వాగులో తలలేని మృతదేహం లభ్యమైంది.సీఐ నాగార్జున,ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

చాయ్ దుకాణాల మాదిరిగా బీర్ షాపులు

జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య

జడ్చర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం యువతను పెడదారిలో మళ్లించి ధనార్జనే ధ్యేయంగా పాలమూరు జిల్లాలో మైకో బ్రువరీలు తెరవడానికి అవకాశం కల్పిస్తామని సరైన విధానం కాదని జెడ్పి మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య విమర్శించారు. సర్కారు నిర్ణయంతో యువత మద్యానికి అలవాటు పడి మరింత చెడుదారులు పట్టే అవకాశం ఉందన్నారు. మాజీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బెల్టుషాపులు తొలగిస్తామని మాట్లాడి అధికారంలోకి వచ్చిన తర్వాత పాలమూరులో మైకో బ్రువరీలు ఎన్నిదుకాణాలైన ఏర్పాటు చేసుకోవచ్చు అంటూ దరఖాస్తులకు ఆహ్వానం పలకడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే మైకో బ్రువరీలు ఏర్పాటు మానుకోవాలని హితవు పలికారు.

చెరకు రైతులకు సబ్సిడీలు కొనసాగించాలి

కృష్ణవేణి చెరకు ఫ్యాక్టరీ యాజమాన్యానికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూర్ సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కృష్ణవేణి చెరకు ఫ్యాక్టరీ సంఘం నాయకులు రైతులకు గత సంవత్సరం కొనసాగించిన విధంగానే సబ్సిడీలను ప్రస్తుత సీజన్కు కూడా కొనసాగించాలంటూ శనివారం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజన్న ఉపాధ్యక్షులు వాసారెడ్డి ఆధ్వర్యంలో యాజమాన్యాన్ని కలిసి వినతిపత్రం అందజేసినట్లుగా విలేకరులకు తెలిపారు. ఈ మేరకు వారు ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం రైతులకు సబ్సిడీలు సరైన పద్ధతిలో అందించిన నేపథ్యంలో గతానికంటే ఈ సంవత్సరం చిరకు ఉత్పత్తి పెరిగిన నేపథ్యంలో ప్రస్తుత సంవత్సరం కూడా అదే పద్ధతి కొనసాగించి చిరకు ఉత్పత్తులను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తరింపజేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జిల్లాలోని ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధి మాదిరిగానే శాంతినగర్ జోన్ లో కూడా చెరకు ఉత్పత్తి పెంచేందుకు యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరినట్లుగా తెలిపారు. చెరుకు పంటలు కోసేందుకు అమాలి మరియు లేబర్ ను సకాలంలో రప్పించి కోతలు మొదలైన నాటి నుండి చివరి వరకు ఒకే విధంగా రేట్లు చెల్లించే విధంగా యాజమాన్యమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులు నష్టపోవాల్సి వస్తుందని వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరుకు రైతులకు ఇస్తున్న సబ్సిడీలను సకాలంలో అందజేసి రైతులను రుణ విభక్తులను చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు అంతేకాకుండా ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధి నుండి అప్పరాల సమీపంలో గల చెరుకు ఫ్యాక్టరీకి చెరుకు పంటను తరలించేందుకు రవాణా మార్గాన్ని సులభతరం చేసే విధంగా అధికారులతో చర్చించి సమయపాలన పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకులు ఆంజనేయులు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను విడుదల చేసిన ఎంపీడీవో

జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీవో సిబ్బంది

అలంపూర్ సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: అలంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న ఓటర్ల జాబితాను అలంపూరు ఎంపీడీవో పద్మావతి ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల ప్రక్రియపై ఓటర్ల జాబితాను శనివారం విడుదల చేశారు. ఎంపీటీసీ జడ్పిటిసి ఓటర్ల జాబితా పై ఆయా పార్టీ నాయకులకు గాను, ప్రజలకు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 8వ తేదీ లిఖితపూర్వకంగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు గాను మరియు ఎంపీడీవో కార్యాలయాల్లోనూ ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో పద్మావతి తెలిపారు అట్టి ఫిర్యాదులను ఈనెల 9వ తేదీ, 10వ తేదీ లోపు తొలి జాబితాను విడుదల చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కళ్యాణ్ మహేష్ ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

13న ట్రస్మాచే ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

- ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బి లక్ష్మణ్

భూత్పూర్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త: జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) అవార్డ్స్ ఇవ్వనుందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బి లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు వంశీమోహన్‌రెడ్డిలు తెలిపారు.ఈ అవార్డులను ఈ నెల 13న జిల్లా కేంద్రంలోని భగీరథికాలనీ భూత్పూర్‌రోడ్‌లో ఉన్న ఎఎస్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం పది గంటలకు జరిగే ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో ఇస్తున్నట్లు తెలిపారు.శనివారం వారు భూత్పూర్‌లో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏటా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల్లో పనిచేసే ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రకటించినట్లుగానే ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో తక్కువ వేతనాలతోనాణ్యమైన విద్యనందిం చేందుకు తోడ్పాటునందించే ఉపాధ్యాయుల్ని గుర్తించి వారికి అవార్డులు ఇచ్చేందుకు ట్రస్మా జిల్లాశాఖ నిర్ణయించిందని పేర్కొన్నారు. ట్రస్మా కుటుంబ సభ్యులుగా ఉంటూ విద్యతో పాటు ఉపాధ్యాయుల్ని ప్రోత్సాహించే కరస్పాండెంట్లను ట్రస్మా సత్కరించి వారికి అవార్డులుప్రదానం చేస్తున్నట్లు తెలిపారు.ఈ అవార్డుల కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూధన్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు.ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు ట్రస్మా రూపొందించిన ప్రొఫార్మాలో వివరాలను నింపి తమ పాఠశాలలస్టాంపుతో ఈ నెల8లోపు తమకు అందజేయాలనివారు కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి క్రాంతికుమార్,మండల అధ్యక్షుడు సత్యం,ట్రస్మా మీడియా కన్వీనర్ గొడుగు వెంకటయ్య,కోకన్వీనర్ కృష్ణమోహన్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

ఖిల్లాగణపురం సెప్టెంబర్6, ప్రభాతవార్త: నిత్యవసర సరుకులతో పాటు జీవిత బీమా లపై జిఎస్టి పన్నును ఎత్తివేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి మండల కేంద్రంలో శనివారం బిజెపి నాయకులు బుచ్చిబాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనె పప్పులు బెల్లం టూత్ పేస్టులతో పాటు సిమెంటు, సీకు ఎలక్ట్రానిక్ వస్తువుల పైన జిఎస్టి తగ్గించడం జరిగిందని అదేవిధంగా హెల్త్ ఇన్సూ రెన్స్ తో పాటు లైఫ్ ఇన్సూ రెన్స్ లపై జీఎస్టీ జీరో శాతం చేయడం జరిగిందని వారు తెలిపారు. దీంతో సామాన్య ప్రజలపై భారం తగ్గిందని దీనికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రధాని మోదీకి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్, జిల్లా కౌన్సిల్ నెంబర్ సత్యనారాయణ, జిల్లా ఓబిసి కార్యదర్శి ఆశన్న, మండలకోశాధికారి గోపాల్‌రెడ్డి ,కేశన్న, రాములు, చెన్నయ్య, బెస్తరాజు, విష్ణు, హేమంత్, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

8న కలెక్టరేట్ ఎదుట వికలాంగుల ధర్నా

-ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు

భూత్పూర్,సెప్టెంబర్6,ప్రభాతవార్త: వికలాంగులకు పెన్షన్‌ను పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 8న జిల్లా కలెక్టరేట్ ముందు వికలాంగులతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతిమాదిగ,ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగ శివకుమార్ మాదిగ తెలిపారు. శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి-44కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్నికల మ్యానిఫెస్టోలో సీఎం రేవంత్‌రెడ్డి వికలాంగులకు రు.6000లు,చేయూత పథకం ద్వారా రు.4000లు వికలాంగులకు పెన్షన్లు ఇస్తామని ప్రకటించి రెండేళ్ల గడుస్తున్నా వికలాంగులు పెన్షన్లు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల విషయంలో ఎన్నికల మ్యానిఫెస్టోను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నెల 8న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాకు జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో హాజరై తన నిరసనను తెలపాలని వారు కోరారు.ఈ సమావేశంలో వీహెచ్‌పీఎస్ మండల నాయకుడు గడ్డం యాదయ్య,మహిళా అధ్యక్షురాలు సుజాత,ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్,ఎమ్మార్పీఎస్ నాయకుడు శ్రీరామ్,సంకలమద్ది యాదయ్య,కూడల సత్యం,మండి రాము,మన్యం, శేఖర్,లలిత, మద్దిగట్ల రాములు,టైలర్ అశ్వక్ పాల్గొన్నారు.

ఫస్ట్ కేంద్రంతో మహిళలకు జీవనోపాధి

మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జి.మనోహర్

మహబూబ్‌నగర్, సెప్టెంబరు6ప్రభాతవార్త: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్‌లోని మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ మాట్లాడుతూ వంటింటికే పరిమితం అనుకున్న మహిళలను తమ కాళ్ళ మీద తాము నిలబెట్టేందుకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సంకల్పించి, మహబూబ్‌నగర్ ఫస్ట్‌పేరుతో మహిళలకు ఉచితంగా వివిధ కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో వారికి వివిధ మార్గాల్లో ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. ఇప్పటివరకు 1000 మంది మహిళలకు వివిధ రకాల కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ సెంటర్‌ను ఏర్పాటు చేసి మన మహబూబ్‌నగర్ ఆడపడుచులకు తన సొంత నిధులతో నైపుణ్య శిక్షణ ఇప్పిస్తున్నందుకు ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వివిధ కోర్సుల్లో మహిళలకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్న టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఎ అనిల్, మహబూబ్ నగర్ ఫస్ట్ ఇంచార్జీ నిజలింగప్ప, శిక్షకులు గౌతమి, కవిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

చదువు నేర్పిన గురువులకు సన్మానం

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

గురువులను సన్మానిస్తున్న దృశ్యం

కారుకొండలో గురువులను సన్మానిస్తున్న దృశ్యం

దేవరకద్ర, సెప్టెంబరు6 ప్రభాతవార్త: అక్షరాలు దిద్దించి, విజ్ఞానాన్ని పంచిన గురువులకు విద్యార్థుల మదిలో ఎల్లప్పుడూ ఉన్నత స్థానమే ఉంటుంది. తెలుగు, హిందీ,ఇంగ్లీష్,మ్యాథ్స్, సైన్స్, బోధించే ఉపాధ్యాయుల పట్ల ఎక్కువ ఆధరాభిమానాలు ఉంటాయి. అందుకే ప్రిన్సిపల్ నిరంజన్‌రెడ్డి మాస్టారు అంటే విద్యార్థులకు అంత ఇష్టం. ఈసందర్భంగా అలాంటి ఉపాధ్యాయులకు శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పదో తరగతి 2025 దేవరకద్ర గ్రామానికి చెందిన మ్యాదరి వరుణ్ గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో 533 ఉత్తమ ఫలితాలు సాధించారు.అందుకుగాను వరుణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తనకు విద్య నేర్పిన గురువులకు కృతజ్ఞతపూర్వకంగా సన్మానం కార్యక్రమం చేశారు.

పేరూరులో: కొకుంట్ల మండలం, పేరూరు గ్రామంలోని బిబికే యండిఏవి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం ఎల్‌కేజీ, యూకేజీ ఫస్ట్ క్లాస్‌విద్యార్థులు కలిసి ఉపాధ్యాయురాలయిన ఫర్హీన్‌బేగంకు శాల్వా, పూలబొకేతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడమే వారి లక్ష్యంగా పనిచేస్తున్నారని, ఉపాధ్యా యులు కేవలం విద్యావేత్తలు మాత్రమే కాదు, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులు ప్రేరణలు కూడా అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు.

బిజినేపల్లి, సెప్టెంబరు6 ప్రభాతవార్త: కాకుండా ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు కల్లు శ్రీనివాస్‌గౌడ్ ఉపాధ్యాయులను పూలమాల, శాలువాలతో సన్మానించారు. విద్యార్థుల తీర్చిదిద్డి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే గురువు ఈ సమాజంలో ప్రత్యక్ష దైవం అన్నారు.ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయులు రామకృష్ణ, ఇంద్రాణి, భాగ్యలక్ష్మి, శ్రీకాంత్, లావణ్య, చెన్నమ్మ విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

వడ్డేపల్లి, సెప్టెంబరు6 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రం యందు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయదినోత్సవాన్ని మండల విద్యాధికారి బి. నరసింహులు అధ్యక్షతన బి. రామకృష్ణ ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరై,ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే అని,విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో మొబైల్ టీవీసోషల్ మీడియా ద్వారా విద్యార్థులలో విపరీతమైన మార్పులువస్తున్నాయి. వాటిని ఉపాధ్యాయులు కంటికి రెప్పల కాపాడుతూ,యువత పెడదోవ పట్ట కుండా,వారిని సన్మార్గంలో నడిపించే గురుతర బాధ్యత గురువులుగా మనందరిపైన ఉందని తెలియజేశారు. మండలంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులు అయినటు వంటి రాజశేఖర్ ఆచారి స్కూల్ అసిస్టెంట్ గణిత ము, ఎల్.శేషమ్మ స్కూల్ అసిస్టెంట్, ఆంగ్లము ఎంపీ అబ్దుల్ జావిద్, స్కూల్ అసిస్టెంట్ భౌతిక శాస్త్రము, ఎం.నరేష్‌కుమార్ ఎస్జిటి యుపి ఎస్ కోయిల్దిన్నె,కే.జయరాములు ఎస్జిటి పిఎస్ రామ చంద్రనగర్, ఎం.దేవేంద్రుడు ఎంపీపీ, ఎస్.కొంకల జేనవనీత ఎస్జిటి, ఎంపీపీ ఎస్.రామాపురంవన్, వై.పద్మ ఎస్ఓ కేజీబీవీ వడ్డేపల్లి,సృజన ఎంఐఎస్ కోఆర్డినేటర్‌లను ఘనంగా సన్మానించు కోవడం జరిగింది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

లబ్ధిదారులు అంటే కాంగ్రెస్ కార్యకర్తలా?!

బిజెపి నాయకులు

ఇండ్లు లేని నిరుపేదలను కలిసిన బిజెపి నాయకులు

చిన్నంబావి, సెప్టెంబర్6 ప్రభాతవార్త : రాష్ట్రంలో పలు పథకాలలో లబ్ధిదారులుగా కాంగ్రెస్ కార్యకర్తలను మాత్రమే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని, ఇది ముమ్మాటికి తప్పుడూ ఎంపికలన్నీ బీజేపీ రాష్ట్ర నాయకులు చిన్న మల్లయ్య, దారాసింగ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో అనర్హులను అర్హులుగా ప్రకటించడం అందులో నిజమైన అర్హులను విస్మరిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యమా కాదా అని ప్రశ్నించారు. గ్రామంలో అనర్హులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి అర్హులైన నిరుపేదలకు మొండి చేయి చూపారని వారు అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో గత 20ఏళ్లుగా నిరు పేదలకు న్యాయం జరగలేదని, అలాగే శ్రీశైలం నిర్వాసితుల 98 జీవో అమలులో నిరక్ష్యం జరిగిందని, మంత్రి జూపల్లి కృష్ణా రావు చిత్తశుద్ధి ఉంటే, శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారుల విషయంలో అర్హుల ను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గుకురుమయ్య నాయుడు, రాష్ట్ర నాయకులు ధారాసింగ్, చిన్న మల్లయ్య, జానీ, నరసింహ, గోపి నాయుడు, నారాయణ, చెన్నయ్య యాదవ్, గణేష్‌రెడ్డి, సత్యరెడ్డి పాల్గొన్నారు.

రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహించవద్దు

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి కుమార్

ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు ఆసుపత్రి పట్ల నమ్మకం కలిగించేలా వైద్యులు ప్రవర్తన ఉండాలన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో ఉన్న వార్డుల్లో పర్యటించి నేరుగా రోగులతో మాట్లాడుతూ వైద్యం ఎలా అందుతుంది, ఎమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని అడిగారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించడం చాలా అవసరమని, ఆసుపత్రికి వచ్చే రోగులతో, వారి వెంట ఉన్న వారితో మర్యాదగా నడుచుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు.అదే విధంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ కేంద్రాన్ని పరిశీలించి గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంహెచ్ఎన్ పిఓ డాక్టర్ లక్ష్మణ్, కల్వకుర్తి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ బీమానాయక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం, క్లస్టర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మకూడదు

- ఎస్ఐ కురుమూర్తి

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

వెల్దండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: గుర్తుతెలియని అపరిచిత వ్యక్తి మాటలను ఎట్టి పరిస్థితులలో నమ్మకూడదని ఎస్ఐ కురుమూర్తి అన్నారు. మండలంలోని గుండాలలోని ఏకలవ్య మోడల్ పాఠశాలలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ భాస్కర్ అధ్యక్షతన శనివారం విద్యార్థులకు ఎస్సై కురుమూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కురుమూర్తి మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తుల ఫోను కాల్స్ మాటలు నమ్మవద్దని, సెల్ ఫోన్లకు బానిస కాకుండా ఎంత దూరం ఉంటే అంత భవిష్యత్తును తీర్చి దిద్దుకోవడానికి అవకాశం ఉందని, బ్యాంకు అకౌంట్లు, ఓటిపిలను ఎట్టి పరిస్థితులలో తెలియజేయరాదన్నారు. రోజురోజుకు సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, ప్రజలు విద్యార్థులు దీనిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భాస్కర్, కృష్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ప్యాడ్‌ల పంపిణీ

ఉప్పునుంతల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల బాలుర పాఠశాల విద్యార్థులకు శనివారం ప్యాడ్‌లను పంపిణీ చేశారు.మాజీ ఎంపీపీ తిప్పర్తిఅరుణా నర్సింహారెడ్డి తనయుడు ప్రవాస భారతీయుడు తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి అందించిన ఆర్థిక సహకారంతో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ప్యాడ్‌లను పంపిణీ చేశారు.అందులో భాగంగామండల కేంద్రంలో ప్రాథమిక బాలుర పాఠశాల విద్యార్థులకు మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణా నర్సింహారెడ్డి లో చేతుల మీదుగా పంపిణీ చేశారు.కార్యక్రమంలో మాజీఎంపీపీ తిప్పర్తి అరుణా నర్సింహా రెడ్డి, పాఠశాల హెచ్ఎం ఎం శ్రీనివాసులు,ఉపాధ్యాయులు సంగీత,సూరం ప్రశాంత్ రెడ్డి (బిట్టు)లు ఉన్నారు.

సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఉప్పునుంతల, సెప్టెంబరు6 ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా ఆరు లక్షల నుంచి 10 లక్షలకు బీమా పెంచినందుకు శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ కార్మికుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణా నర్సింహారెడ్డి, మామిళ్ళ పల్లి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, అచ్చంపేట మాజీ సర్పంచ్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిచంద్ర, జిల్లా అధ్యక్షులు మోహన్, మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు తాండ్ర మల్లేష్, ఉపాధ్యక్షులు పరశురాంలు, కోశాధికారి రక్త రామస్వామి గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్, యూత్ కాంగ్రెస్ ఇంచార్జి అంతటి శేఖర్ గౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు శ్రీను, రామచంద్రయ్య, మల్లయ్య, ఖాసిం, ఆలూరు శీను, మేకల కురుమయ్య, సాలయ్య, బింగి శీను, దోర్నాల శీను, వెంకటయ్య, కృష్ణ, కాలూరు శీను పాల్గొన్నారు.

శనైశ్చరస్వామికి అభిషేక పూజలు

బిజినపల్లి, సెప్టెంబరు6 ప్రభాతవార్త: నంది వడ్డేమాన్ గ్రామంలో శనేశ్వర స్వామికి తిల తైల అభిషేక పూజలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీసార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్య ఫలితం దక్కుతుందని ప్రధాన అర్చకులు గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి అన్నారు. కాకతీయుల సామంత రాజులు గోన బుద్దారెడ్డి, గన్నారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకపూజలు, అర్చనలు ప్రత్యేకంగా పూజలు చేయించారు.ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య, వీరశేఖర్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

వెల్దండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుందనిఏఈ వెంకటేష్, లైన్‌మెన్ లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దండ టౌన్‌లో ఎల్టిలైన్ల మరమ్మత్తుల నిమిత్తం వెల్దండ టౌన్ పీడర్ మాత్రమే విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, కావున టౌన్‌లోని విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు ప్రజలు సహకరించాలని కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

పెబ్బేరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: పెబ్బేరు మండలానికి చెందిన ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధ్యాయులకు శాలువా, ప్రశంస పత్రం, జ్ఞాపికలతో ఘన సన్మానం నిర్వహించారు. పెబ్బేరు మండలానికి చెందిన ఉపాధ్యాయులు దొడ్ల దయానంద్, చిన్న రాములు, సుదర్శన్, మల్లికార్జున్ మోడల్ స్కూల్‌లో పకీరయ్య, బుచ్చయ్య విరికి ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిఇఓ అబ్దుల్ ఘని, ఏఎంయు.మహానంది తదితరులు సన్మానించి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మంచి పేరు తేవాలని ఆకాంక్షి ంచారు.

ఎంపీటీసీ, జడ్పిటిసిల ఓటర్ల ముసాయిదా విడుదల

10న తుది ఓటర్ జాబితా విడుదల

ఇటిక్యాల సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల కమిషన్ మరియు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ఆదేశాల

మున్సిపాలిటీ కార్మికుడు మృతి

మృతి చెందిన మున్సిపాలిటీ కార్మికుడు

నారాయణపేట, సెప్టెంబరు6 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ మంచినీటి సరఫరా విభాగంలో ఉద్యోగిగా పనిచేస్తున్న బురిడీ వాడి నివాసి శాసనపల్లి శేఖర్ (45) గుండెపోటుతో మృతి చెందాడు. నిమజ్జన ఉత్సవాలు భాగంగా నృత్యాలు చేస్తూ ఉండగా అనుకోకుండా కిందపడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన ప్రజలు స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ సిపిఆర్ చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని వెంటనే నారాయణపేట పాత బస్టాండ్ దగ్గర ఉన్న యశోద హాస్పిటల్‌కి హుటాహుటిన తరలించారు. ఆపాటికే ఆ వ్యక్తి మృతి చెందాడని గుండెపోటుకు ప్రధాన కారణం అధిక శబ్దం కారణమై ఉండొచ్చని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల

చిన్న చింతకుంట, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు గాను రాష్ట్ర ఎన్నికల సంఘం మండల ప్రాదేశిక డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను ప్రచురించాలని ఆదేశాల మేరకు శనివారం ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ జాబితాను ప్రచురణ విడుదల చేశారు. ఈ ఓటర్ జాబితా పై అభ్యంతరాలను తెలిపేందుకు ఈనెల 8న మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

చెత్త తొలగింపుతోనే పరిసర ప్రాంతాలు పరిశుభ్రం

శక్తిపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ స్వామి శాంత నంద పురోహిత్

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : చెత్తను ఎప్పటికప్పుడు తొలగింపుతోనే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంటాయని నారాయణపేట శక్తిపీఠం వ్యవస్థాపకులు డా. స్వామి శాంతానంద పురోహిత్ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనం వేడుకల్లో భాగంగా శక్తి పీఠం ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో చెత్తాచెదరం ఎక్కడికక్కడ పడడంతో స్వయానా స్వామీజీ చెత్తను ఏరవేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. స్వామీజీ చేస్తున్న సేవలను చూసి చుట్టుపక్కల వారు సైతం చెత్తను ఏరివేయడంలో భాగస్వాములు అయ్యారు.

ఎల్ఐసి బీమా.. కుటుంబానికి ధీమా

ఎల్ఐసి డివిజనల్ అధికారి సంధ్యారాణి

భార్గవిని సన్మానిస్తున్న దృశ్యం

ఇటిక్యాల సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎల్ఐసి పాలసీ బీమాను ప్రతి ఒక్కరు చేయించుకొని కుటుంబంతో ధీమాగా ఉండాలని ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియంపై కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ ని కూడా రద్దు చేసిందని సీనియర్ ఎల్ఐసి డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు. గద్వాల బ్రాంచ్ పరిధిలో నూతనంగా ఏజెంట్లుగా చేరి అనతి కాలంలోనే టార్గెట్ ను పూర్తి చేయడంతో ఆ ఏజెంట్లను వారి వారి నివాసాలకు వెళ్లి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన కుమారి భార్గవి తనకు కేటాయించిన పాలసీ టార్గెట్లను పూర్తి చేయడంతో భార్గవిని ఆమె తండ్రి బీమపల్లిని ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి బ్రాంచ్ ఎల్ఐసి అభివృద్ధి అధికారి బాదాం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలోఎల్ఐసి ఏజెంట్ భార్గవిని వారు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అంతేకాక ఏజెంట్లు రేణుక.విష్ణు. రేఖ కరుణాకర్ లను కూడా వారి వారి నివాసాలకు వెళ్లి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ఎల్ఐసి మేనేజర్ సంధ్యారాణి మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలో చదువుకున్న యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండాబీమా సఖిలుగా మారితమ కాళ్లపై తామునిలబడి కుటుంబాలకు అండదండలు అందించేందుకు దోహదపడుతుందన్నారు. బీమా చేయించేందుకు ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎల్ఐసి బీమా ప్రీమియం పాలసీపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించి బీమా లో చేరే విధంగా చూడాలని ప్రీమియం పాలసీపై కేంద్ర ప్రభుత్వం కూడా జీఎస్టీని రద్దు చేసిందని దీంతో ప్రీమియం కూడా తగ్గనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్. గద్వాల సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కులశేఖర్. అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు. ఐసిఈయు గద్వాల బ్రాంచ్ సెక్రటరీ రంగారావు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు లీకేజీ

ధన్వాడ, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : మండల పరిధిలోని గున్ముక్ల మంత్రోనిపల్లి గ్రామల మధ్య మిషన్ భగీరథ ఎయిర్ పైపు నుంచి ఐదు రోజుల నుంచి నీళ్ల వృధాగా రోడ్డుపై పారుతున్నాయి. అధికారులు ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీళ్లను వృధాగా పోకుండా చూడాలని మంత్రోనీ పల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రికి ఘన స్వాగతం

ఇటిక్యాల సెప్టెంబర్6, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శనివారం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ మంజూరు పత్రాలను పంపిణీ చేసినందుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గద్వాలకు వెళ్తుండగా మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప. పోతురాజు సోమనాద్రి. మాజీ సర్పంచ్ రాముడు. నాయకులు తిమ్మారెడ్డి. బజారన్న. తదితరులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. 1

హిందూ-ముస్లిం ఐక్యతకు వినాయక మండపం వేదిక

ముస్లిం సోదరులను సన్మానిస్తున్న దృశ్యం

నారాయణ పేట, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: నారాయణపేట పట్టణ కేంద్రంలోని స్థానిక కుర్వగేరి సంఘం ఆధ్వర్యంలో 41 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వినాయక మండపం వద్ద ముస్లిం మైనారిటీ నాయకులను హిందూ భక్తులు శలవ పూలమాలతో ఘనంగా సన్మానించారు. హిందూ, ముస్లిం ఐక్యతను చాటి చెప్పే ఈ సన్మాన కార్యక్రమానికి హిందువులు ముస్లింల మధ్య సఖ్యతా భావం పెంపొందేందుకు ఈ వేడుక వేదిక అయిందని మాజీ మార్కెట్ చైర్మన్ సుధాకర్, బట్టి తిప్పన, కె.వెంకటప్ప, బి.తిమ్మన్న తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు సౌభ్రాతృత్వం సామరస్యమే శాంతి సమృద్ధులకు పునాది అని ఆయన గుర్తు చేశారు. సర్పరాజ్, అఫ్జల్.పాటు ఇరువురిని సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా రెండు వర్గాల ప్రజలు పరస్పర మైత్రిని మరింత బలోపేతం చేసుకున్నారని భవిష్యత్తులో కూడా ఇలాంటి ఐక్యతా వాతావరణమే సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు.

మాజీ జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

ఇటిక్యాల సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్యకు మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శనివారం పోతురాజు సోమనాద్రి ఆధ్వర్యంలోగ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్. బీమపల్లి.తిమ్మప్ప గౌడ్ వారి నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల కోసం పనిచేస్తున్న పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటూ అందరి దీవెనలు పొందాలని అలాగే పార్టీలో ఉన్నత పదవులు పొందాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకున్నట్లు వారు తెలిపారు.

ఓటరు జాబితా విడుదల

ఊట్కూర్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయంలో సెప్టెంబరు 8న మద్యాహ్నం 2 గం.లకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ శాతం జాబితాపై రాజకీయ పార్టీ ప్రాతినిధ్య సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెప్టెంబరు 6 నుంచి 8వ తేదీ వరకు పోలింగ్ శాతం జాబితాపై ఆక్షేపణలు స్వీకరించబడతాయని, ఆ ఆక్షేపణలపై తుది నిర్ణయం తీసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు, మండల అధ్యక్షులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిడీఓ ధనుంజయ గౌడ్ కోరారు.

దేవతామూర్తుల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అగ్నిగుండం నంది కోళ్ల సేవ ప్రధాన ఘట్టాలు

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం

చిన్న చింతకుంట సెప్టెంబరు6 ప్రభాతవార్త: మండలంలోని లాల్‌కోట గ్రామంలో శ్రీ ఆంజనేయ, శివేశ్వర, వెంకటేశ్వర వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.బ్యాండ్ మేళాలతో భజన కీర్తన నడుమ దేవతామూర్తుల వెండి ఆభరణాలను గ్రామంలోని కోఆపరేటివ్ బ్యాంకులో ప్రత్యేక లాకర్ లో భద్రపరిచారు .ఆలయ అర్చకులు దేవత మూర్తుల వెండి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పుర వీధుల గుండా వెండి ఆభరణాలను ఊరేగింపుగా దేవత మూర్తుల ఆలయాలకు చేర్చారు.అక్కడ ఆలయ అర్చకులు వెండి ఆభరణాలు శుభ్రపరిచి దేవత మూర్తులకు అలంకరించారు.దీంతో బ్రహ్మో త్సవాలు ప్రారంభమయ్యాయి.ఆదివారం చంద్రగ్రహణం కారణంగా ఆలయాలలో ఎలాంటి పూజా కార్యక్రమాలను నిర్వ హించడం లేదని భజన మండలి సభ్యులు తెలిపారు.ఈ బ్రహ్మో త్సవాలు మూడు రోజులపాటు కొనసాగుతాయి. సోమవారం ఉదయం శివాలయం నందు స్వామివారి అభిషేకం,శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అఖండ భజనలు కొనసాగుతాయి. వివిధ గ్రామాల నుంచి భజన మండలి సభ్యులు ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు.రాత్రి తెల్లారితే మంగళవారం తెల్ల వారు జామున 3:00 గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి స్వామివారి రథోత్సవం, నంది కోళ్ల సేవ శివాలయం వరకు కొనసాగుతాయి. ఉదయం 04:30 శ్రీ వీరభద్ర స్వామి సేవ, అగ్గిగుండం పూజా కార్యక్రమాలు జరగను న్నాయని భజన సభ్యులు తెలిపారు.ఉదయం శ్రీ ఆంజనేయ స్వామివారి తీర్థావళి కార్యక్రమం,మరియు నది స్థానం జరుగును. రాత్రికి పెద్ద మంగళారతిలో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాల్లో శివాలయం నందుదాసరి రామ చంద్రి, శ్రీఆంజనేయ స్వామి దేవాలయము నందు శ్రీ మల్లికార్జున కురువ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కాకుండా గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరవుతారు.

లాకర్ల నుంచి వెండి ఆభరణాలను తీసుకొస్తున్న భక్తులు

వెండి ఆభరణాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

విద్యుత్ స్తంభం చుట్టూ పేరుకుపోయిన చెట్లు

◆ ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించని అధికారులు

ఉప్పునుంతల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాల యాలకు వెళ్లే రహదారులపై విద్యుత్ స్తంభాలకు కలిపిన తీగలు చెట్ల కొమ్మలతో అల్లుకొని ప్రమాదకరంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెట్లు మరింతగా పెరిగి తీగలపై వాలి ఉండటంతో ఎప్పుడైనా షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల మహిళా సమాఖ్య భవనానికి ఎదురుగా ఉన్న పాల కేంద్రం వద్ద, పోలీస్ స్టేషన్‌కు వెళ్ళే ప్రధాన రహదారి గుండా వెళ్ళిన విద్యుత్ లైన్ వెంట ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది.వివిధ పనుల నిమిత్తం అధికారులు, ప్రజలు రాకపోకలు సాగించేటప్పుడు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మండల కేంద్రంలో లో వోల్టేజ్ ని తట్టుకునేందుకు అదేవిధంగా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను అమర్చారు,కానీ విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న తీగలను తొలగించకపోవడం విడ్డూరంగా ఉందని చెప్పవచ్చు, గట్టుకాడిపల్లి ప్రకృతి వనంలో విరివిగా పెరిగిన చెట్లకు తీగలు వేలాడుతున్న పట్టించుకునే వారు లేరు.తరుచుగా విద్యుత్ అధికారులు అప్పుడప్పుడు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించి, గ్రామంలోని ప్రధాన రహదారి లో ఉన్న విద్యుత్ స్తంభాలకు తగులుతున్న చెట్ల కొమ్మలను నరికి వేసినప్పటికీ మండల పరిషత్ ఆవరణలో ఉన్న స్తంభాలకు అల్లుకున్న తీగలను ముళ్ల పొదలను తొలగించక పోవడం ఎంత వరకు సమంజ సమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి చర్యలు చేపట్టే కంటే ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకుంటే విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి చెట్ల కొమ్మలను తక్షణమే తొలగించాలని, విద్యుత్ తీగలను సక్రమంగా సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రభుత్వ కార్యాలయాల వద్ద విరివిగా పెరిగిన చెట్లకు అల్లుకుపోయిన విద్యుత్తు లైను

వసతి గృహ విద్యార్థులను మన పిల్లలుగా భావించాలి

◆ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి ◆ మెనూ ప్రకారం ఆహారం అందించాలి : ఆర్డీఓ కడం సురేష్

నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: వసతి గృహ విద్యార్థుల పట్ల ఆత్మీయంగా ఉంటూ వారి అభివృద్ధికి తోడ్పడాలని నాగర్‌కర్నూల్ ఆర్డీఓ కడం సురేష్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీసీబాలుర వసతిగృహాన్ని సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దూర ప్రాంత విద్యార్థులకు వసతి గృహాలు విజ్ఞాన అందించే దేవాలయాలని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని విద్య పై శ్రద్ధ పెట్టి అభివృద్ధిలోకి రావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను మన పిల్లలుగా భావించి వారికి మంచి చెడులు చెప్పాలని వార్డెన్ పోల శివయ్యకు సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగాఉండేలా చూడాలని ఆదేశించారు. వ్యాధుల కాలం కాబట్టి విద్యార్థులు భోజనం చేసే డైనింగ్ హాలు నిద్రించే గదులు మరియు విద్యార్థులు వాడే టాయిలెట్స్ ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కడం సురేష్

డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు రంగులు మార్చి రాజకీయం చేస్తున్న కాంగ్రెస్

◆ కెసిఆర్ ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను కాంగ్రెస్ మంత్రులు ప్రారంభించడం సిగ్గుచేటు
◆ అడ్డుకుంటామని భయంతో అక్రమ అరెస్టులు
◆ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

గద్వాల టౌన్ సెప్టెంబర్6, ప్రభాతవార్త: కెసిఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు రంగులు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని, సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్నట్లుగా బిఆర్ యస్ ప్రభుత్వంలో నిర్మించిన ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు ప్రారంభించడం సిగ్గుచేటు అని గద్వాల నియోజక వర్గ బిఆర్ యస్ పార్టీ ఇంచార్జీ బాసు హనుమంతు నాయుడు మండిపడ్డారు. శనివారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మెడికల్ కాలేజీ సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌ల ప్రారంభోత్సవానికి వస్తున్న మంత్రులను అడ్డుకుంటామని భయంతో బిఆర్ యస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని, అక్రమ అరెస్టులతో వాస్తవాలను దాచలేరని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ ప్రభుత్వం,ఇక్కడి పాలకులుఎందుకింత హడావిడి చేస్తున్నారనివారు ప్రశ్నించారు?...గత కెసిఆర్ ప్రభుత్వం లో 41 ఎకరాల్లో రూ.85 కోట్లతో 1,275 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణానికి బీఆర్ఎస్ సర్కారు శ్రీకారం చుట్టింది అని గుర్తు చేశారు. పనులన్నీ నాడు ప్రభుత్వం పూర్తి చేస్తే నేడు కాంగ్రెస్ ప్రారంభించి క్రెడిట్ అంతా కొట్టేయాలని చూస్తున్నదని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నీటి వసతి,సరైన సిసి రోడ్లు,లేకున్నా స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వస్తుందని భయంతోనే ప్రారంభం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి స్థానిక ఎన్నికలలో ఓట్లు దండుకుందామని కుట్రలు చేస్తున్నట్లు వారు విమర్శించారు. తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చిన ప్రజలు కాగ్రెస్ పార్టీనీ ఓడించేందుకు సిద్ధంగా వున్నారని వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ పాలకులు హడావుడి కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని, ఇక్కడి పాలకులు నియోజకవర్గంలో చూసిన అభివృద్ధి శూన్యం అని,గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని నేడు ప్రజలకు చూపిస్తూ అన్ని పనులను తామే అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకుటున్నారని వారు ఆరోపించారు.ఈ సమావేశంలో రాజా రెడ్డి, మోనేష్,చక్రిధర్‌రెడ్డి,గంజిపేట రాజు,శ్రీనివాస్ గౌడ్,వెంకటేష్ నాయుడు,శ్రీరాములు,రాయపురంవీరేష్,డి.శేఖర్ నాయుడు, ఎండి.మాజ్, 2 వార్డ్ నర్సింహులు,అబ్రహం,రజిని బాబు,మునిమోర్య,రామ్మోహన్ యాదవ్,గోవర్ధన్,గోవిందు,చిన్న యాదవ్, ప్రహ్లాద్,గోనుపాడు రాము,తిమ్మప్ప,అంజి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బాసు హనుమంతు నాయుడు

స్వచ్ఛందంగా మంచినీటి ట్యాంక్ ఏర్పాటు

బిజినేపల్లి, సెప్టెంబరు 6ప్రభాతవార్త: గంగారం గ్రామంలో పురాతన ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం స్వచ్ఛందంగా మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ తోట శ్రీనివాసులు 80 వేల సొంత నిధులతో మంచినీటి ట్యాంకును కట్టించడంపై గ్రామస్తులు అభినందించారు. శనివారం నీటి ట్యాంకును భక్తుల సౌకర్యార్థం ప్రారంభించిన మాజీ సర్పంచ్ గుండ్లపల్లి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సేవాభావాన్ని కలిగి ఉండాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో తన వంతుగా తోట శ్రీనివాసులు పాలుపంచుకోవడం అభినందనీయం అన్నారు. శ్రీనివాసులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి తమ వంతు పాత్రను పోషించాలని కోరారు. మాజీ ఉప సర్పంచ్ గట్టయ్య, గ్రామస్తులు తోట చంద్రయ్య,ఆంజనేయులు, సందరవి, పిట్టల తిరుపతయ్య, చెన్నారెడ్డి,బొందయ్య, సాలె తిరుపతయ్య పాల్గొన్నారు.

శ్రీరంగనాయకస్వామి ఆలయం

చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత

శ్రీరంగాపూర్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీరంగనాయక స్వామి ఆలయంను ఆదివారం రోజు పౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీ రంగనాయక స్వామివారికి ఉదయం 10 గంటలకు పంచ కలశ స్నపన తిరుమంజనము జరుగును. చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 1 గంటకి ఆలయము దర్శనాలు నిలిపివేయబడును. సోమవారం రోజు పుణ్య హవాచనం స్నపనం అభిషేకం ఆలయ శుద్ధి చేసిన తర్వాత ఉదయం ఎనిమిది గంటలకు దర్శనం ఉండును. ఈ విషయాన్ని భక్తులందరూ గమనించగలరని ఆలయ అర్చకులు తెలియజేయడం జరిగింది.

సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి అబ్జర్వర్‌గా వెళ్లిన ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్

అలంపూర్ సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : ఒరిస్సా రాష్ట్రంలో కటక్ రూరల్ డిసిసికి సంఘటన్ సృజన్ అభియాన్‌కార్యక్రమానికి అబ్జర్వర్‌గా నియమింపబడిన ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ సంపత్ కుమార్ ఒరిస్సాలోని అత్తాఘర్ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించి, ముఖ్య నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో చర్చించి వారి అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బాలానగర్, సెప్టెంబరు6 ప్రభాతవార్త : బాలానగర్ మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి అంబేద్కర్ విగ్రహం కుడిచేయి చూపుడు వేలును గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై దళిత సంఘం నాయకులు శనివారం తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతనుఅవమానించే విధంగా చూపుడు వేలును ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. నిందితుల చర్య పిరికి పంద చర్యగా అభివర్ణిస్తూ,నిందితులను గుర్తించికఠినంగా శిక్షించాల్సిందిగా తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జడ్పీటీసిల ఓటర్ల ముసాయిదా విడుదల

ఓటర్ల ముసాయిదా విడుదల చేస్తున్న దృశ్యం

నవాబుపేట, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల సంఘం 2వ సాధారణ ఎన్నికలు నిర్వహించే నిమిత్తము నవాబ్‌పేట మండల పరిధిలోని 15 ఎంపిటిసిల స్థానాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను పోలింగ్ కేంద్రాల జాబితాను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రచురించటం జరిగింది. రెండు జాబితాలు మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని శనివారంనుండి సోమవారం వరకుఏవైనా అభ్యంతరములు ఉన్నచో రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు తెలియ చేయాల్సిందిగా మండల అధికారులు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. సోమవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశము ఏర్పాటు చేస్తామని అన్ని పార్టీల నాయకులు హాజరై చర్చించి ముసాయిదా జాబితాలను తుది జాబితాలుగా పదవ తేదీ నాడుప్రచురించటం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు ఉన్నారు.

ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

ఆసుపత్రి భవనాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డిఎంహెచ్ఓ రవికుమార్

వెల్దండ, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వైద్య అవసరాల దృష్ట్యా నూతన భవనంలోకి మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు, అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేసి ప్రజా వైద్య అవసరాలను తీర్చినన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సింధు వైద్య సిబ్బంది ఉన్నారు.

శక్తిపీఠం ఆధ్వర్యంలో మహాగణపతి బ్రహ్మోత్సవాలు

నారాయణపేట టౌన్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : నారాయణపేట శక్తిపీఠం ఆధ్వర్యంలో మహా గణపతి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం భాద్రపద శుద్ధ చతుర్దశిని పురస్కరించుకొని మహాగణపతికి ఉదయం పారిజాత పుష్పార్చన, మహా పూర్ణాహుతి, గణపతి హోమమును ప్రముఖ

బొజ్జ గణపయ్యకు వీడ్కోలు

నారాయణపేట టౌన్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : పది రోజులపాటు నిత్య పూజలు అందుకున్న బుజ్జి గణపయ్యకు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఘనంగా వీడ్కోలు పరుకుతూ పట్టణ పురవీధుల గుండా అడుగుల భజన, కోలాటాలు, బ్యాండువాయిద్యాలు, మధ్య యువకులు రికార్డు డ్యాన్సులు చేస్తూ ఆనందోత్సవాల మధ్య ఆడుతూ పాడుతూ శోభయాత్రగా పట్టణానికి సమీపంలోని కొండారెడ్డిపల్లి చెరువుకు నిమజ్జనానికి తరలించారు. నారాయణపేట గణేష్ నిమజ్జనోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. సామాజిక ఆర్థిక రాజకీయ పురాతన చారిత్మికమైన అలంకరణలు చేయడం నారాయణపేట ప్రత్యేకత. వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో చేసిన అలంకరణలుపలువురిని ఆకట్టుకున్నాయి.సెంటర్ చౌక్ వద్ద విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి కరుణాసులకు గం గం గణేశా అంటూ స్వాగతం పలుకుతూ పూజలు చేశారు. జ్ఞాపికలను అందజేసి నిర్వాహకులను సన్మానించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వేడుకలను తిలకించేందుకు వచ్చిన భక్తులకు మంచినీటి సౌకర్యం అల్పాహార సౌకర్యం కల్పించారు.అదేవిధంగా నారాయణపేట శక్తిపీఠం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొండ రెడ్డి పల్లి చెరువు వద్ద పోలీస్, రెవెన్యూ, ఫైర్ స్టేషన్, ఎలక్ట్రికల్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెరువు దగ్గర అనుకోని సంఘటనలు జరుగుతే ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యన్యంగా గోటు ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేశారు. నిమజ్జనం వేడుకలను తిలకించేందుకు జిల్లాలోని వివిధ మండలాల నుండి జిల్లా కేంద్రానికి ప్రజలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఆకట్టుకున్న అలంకరణలు: గణేష్ నిమజ్జనం ఉత్సవాల్లో భాగంగా పలు అలంకరణలు ఆకర్షణీయంగా ఉన్నాయి. మహేశ్వరి సమాజ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్, ఎస్ఎన్కే సమాజ్ పేట ఏరియా ఆసుపత్రి తరలింపులో రోగులు పడుతున్నఇబ్బందులు, శీనుఫ్రెండ్స్ శరభావతరంలో శివుడు అలంకరణ, శాలివాహన యువజన సంఘం మట్టి పాత్రల ప్రాముఖ్యత, సాయి సూర్య ఫ్రెండ్స్, హనుమాన్ యువజన సంఘం కుంభకర్ణుని సంహారం, స్వకుల సాలిసమాజ్ అలంకరణ,మహంకాళి మందిర్ సింధు రాసుడి సంహారం, అలంకరణలు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయి. యువజన సంఘాల నాయకులు జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు

నిమజ్జనంలో పోలీసుల బందోబస్తు

ధన్వాడ, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : ధన్వాడ మండల పరిధిలోని మంత్రోని పల్లి గ్రామంలో వినాయక నిమర్జన కార్యక్రమం అంగరంగా వైభవంగా నిర్వహించడం జరిగింది. అలాగే లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈవేలం పాటలో రూ. 76001లకి టేకులపల్లి రమేష్ దక్కించుకున్నాడు. టేకులపల్లి రమేష్ మాట్లాడుతూ వరుసగా 8 సంవత్సరాల నుండి 8 సార్లు లడ్డు నాకే దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నాడు. లడ్డు తీసుకోవడం వల్ల నాకు పాడి పంటలు బాగా పండుతున్నాయన్నారు. పచ్చి టెంకాయ, పండ్లు సి తిరుపతి రూ.13వేలకు దక్కించుకున్నాడు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మన ట్రిపుల్ ఐటిలో మన పిల్లలు చేరాలి

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అందుకు నేను నిరంతరము కష్టపడతానని అన్నారు. మీరు నాకు తిరిగి ఇవ్వాల్సింది కేవలం ఉత్తమ ఫలితాలు మాత్రమే అని చెప్పారు. మీ అందరూ జీవితంలోస్థిరపడితే మీ తల్లిదండ్రులతో పాటు సంతోష పడడానికి నేను సిద్ధంగా ఉంటానన్నారు. అనంతరం మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం మండల స్థాయి బోధనిభ్యాసన సామాగ్రి (టిఎంఎల్) మేళాను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్ల నర్సింహ్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, చెన్నయ్య, సుధాకర్,వెంకటయ్య,షబ్బీర్,హుసేన్,బొట్టు శ్రీను, శ్రీను, కేశవులు, తహసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద, ఎఎంఓడుంకుడు శ్రీనివాస్, ఎంఇఓ గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

ప్రతి ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అంతటి గొప్పగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో వనపర్తి జిల్లా ఉత్తీర్ణత శాతం పెంచాలనీ.అందుకు ప్రతి ఉపాధ్యాయుడు మనసు పెట్టి బోధించాలని సూచించారు.ఈసందర్భంగా జిల్లాస్థాయి ఉపాధ్యాయ పురస్కారాలు 2025 జిల్లా నుండి 63 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.. మాట్లాడుతూ... క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఉన్న ఏ ఒక్క ఉద్యోగి అయిన ఎంత చేసిన అప్పటి వరకే సంతృప్తి ఉంటుంది కానీ ఉపాధ్యాయుడి వృత్తి చాలా పవిత్రమైనదన్నారు. నిజాయితీగా విలువలతో కూడుకున్న ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. జనాభాసర్వే అయిన..ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిర్వహించిన అందులో ఉపాధ్యాయులు పనిచేస్తేనే అందరికీ ఒక నమ్మకం ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూఉపాధ్యాయులు విద్యార్థులలో తపస్సును రగిలించి.. వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. విద్యార్థులకు బోధనతో పాటు శాస్త్రవేత్తల గురించి మంచి కథలు చెప్పి వారి మనసునుఆకర్షించాలని అప్పుడే విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెడతారన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖిమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డిఈఓ మహమ్మద్ గని, ఎసిజిఇ గణేష్, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

(మొదటి పేజీ తరువాయి)

వైపల్యం గూర్చి ఆ పార్టీ నాయకులు ఎండ గట్టారు.అనంతరం మహిళలు ఖాళీ బిందెలతో ర్యాలీగా ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. తాగునీటి సమస్య తీర్చాలని కోరుతూ ఎంపీడీఓ ద్వారా జిల్లాకలెక్టర్‌కు వినతి పత్రాన్ని పంపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలతో పాటు మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, బీఆర్ఎస్ మండల నాయకులు రవి నాయక్, పి.నాగరాజు, రాజ శేఖర్ శెట్టి,గడ్డికోపుల బాలస్వామి, విజ్జయ్య, పిల్లి పెద్ద రాములు, బీజేపీ మండల అధ్యక్షుడు దేశమోనీ పరశురాముడు, మండల ప్రధాన కార్యదర్శి పిల్లి నాగరాజు, మీడియా కన్వీనర్ మేకల శివ,నాయకులు సిద్ధార్థ,పిల్లి వెంకటస్వామి, కాలనీవాసులు గురు, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

నేడు కురుమూర్తి స్వామి, ఫతేపూర్ మైసమ్మ ఆలయం మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

భక్తులు గమనించి సహకరించాలని తెలియజేశారు.

చిన్న చింతకుంటలో: నేడు చంద్రగ్రహణం వల్ల శ్రీ కురు మూర్తి స్వామి ఆలయం మూసివేయునున్నట్లు ఆలయ ముఖ్య అర్చకులు నంబి వెంకటయ్య, ఆలయ పాలకమండలి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్‌రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు .చంద్ర గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు దర్శనాలు ఉంటాయని వారు తెలిపారు. ఆ తర్వాత స్వామివారి దర్శనాలను నిలిపివేసి సోమవారం ఉదయం 5 గంటల వరకు ఆలయం మూసి వేయనున్నట్లు వారు తెలిపారు. సోమవారం ఐదు గంటల తర్వాత స్వామివారి ఆలయంలో వేద పండితులు సంప్రోక్షణ పూజా కార్యక్రమాలునిర్వహించిన అనంతరం ఉదయం 6 గం.లకు శ్రీకురుమూర్తి స్వామి వారి దర్శనం భక్తులకు కల్పిస్తామని వారు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

గద్వాల టౌన్ సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లు జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ జన్మదిన సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.శనివారం కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అతిథులుగా విచ్చేసిన మంత్రులను సరితమ్మ దంపతులు సన్మానించారు. వీరితో గద్వాలకు చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మంత్రి పరామర్శ

చిన్నంబావి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త: మండల పరిధిలోని మంత్రి స్వగ్రామమైన పెద్ద దగడ గ్రామంలో పోతుగంటి స్వాములు (55) మృతి చెందడంతో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మృతుని మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేశారు. అంత్య క్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా అన్ని సహాయ, సహకారాలు అందిస్తానని, అర్హత ఉంటే రైతు బీమా త్వరలోనే అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామచంద్ర రెడ్డి, బీచుపల్లి యాదవ్, మాజీ జెడ్పిటిసి కృష్ణప్రసాద్ యాదవ్, తేజరెడ్డి,బుచ్చన్న గ్రామ నాయకులు వెంకటేష్, మాజీ సర్పంచ్ పూజారి నరసింహ, మాజీ డైరెక్టర్ లు కురుమయ్య, నరసింహ, నాయకులు వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఇటిక్యాల సెప్టెంబర్6, ప్రభాతవార్త: ఉమ్మడి ఇటిక్యాల లోని ఎర్రవల్లి మండల పరిధిలో ని ఉన్నత పాఠశాల. ప్రాథమికోన్నత. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న 18 మందిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పనిచేస్తూ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. వీరిని శనివారం సాయంత్రం కొండేరు గ్రామంలో గల ఉన్నతపాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి అమీర్ పాష. ముఖ్య అతిథులుగాఇటిక్యాల మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు. వేముల.ధర్మవరం. వల్లూరు గ్రామాల్లో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హనుమంతు. నరేందర్ రెడ్డి. నారాయణ చారిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రశంష పత్రాలను అందజేశారు.ఎంఈఓలు అమీర్ పాష. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అభినందిస్తూ చదువులో విద్యార్థుల భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అంతేకాక విద్యారంగంలో విద్యా ప్రమాణాలను పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హత్యకు గురైన బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణానికి చెందిన బాలయ్య కొడుకు బీరయ్య చేతిలో హత్యకు గురైన బాలయ్య కుటుంబ సభ్యులను ప్రభుత్వాసుపత్రిలో శనివారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించారు. అనంతరం బాలయ్య భార్యను, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఆధైర్య పడద్దని అని అన్నారు. వివిధ గ్రామాలకు చెందిన పాముకాటు గురైన చికిత్స పొందుతున్న యువకులను పరామర్శించి, ఆరోగ్యం జాగ్రత్త చూసుకోవాలని అదేవిధంగా డాక్టర్లకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఈ సమాజంలో ఇలాంటి సంఘటనలు, ఇలాంటి ఘోరాలు చాలా ఎక్కువ అయ్యాయని, దయచేసి కుటుంబ సభ్యులు ఒక్కసారి ఆలోచించండి, ఇలాంటి సంఘటనలు చేసేటప్పుడు సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాటన్ మిల్ యూనియన్ అధ్యక్షులు సూర్య ప్రకాష్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బావండ్ల మధు తదితరులు ఉన్నారు.

నేత్రదానం మహాదానం

కల్వకుర్తి, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త: అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం గొప్పదని కంటి సహాయ వైద్యులు లయన్ బావాండ్ల వెంకటేష్ పేర్కొన్నారు.శనివారం కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఎం జూనియర్, డిగ్రీ కళాశాలలో కంటి దాన అవగాహన సదస్సు నిర్వహించారు. 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల నేత్రదాన అవగాహన సదస్సు ప్రిన్సిపాల్ సదానందం గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్ బావండ్ల వెంకటేష్ నేత్రదానం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. మరణాంతరం ఒక్కరి నేత్రదానం ఇద్దరికీ చూపును ఇస్తుంది. ఇది సమాజానికి చేయగలిగే అత్యుత్తమ సేవ అని అన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి నేత్రదానం ప్రతిజ్ఞ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నేత్రదానం పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సదానందంగౌడ్,అధ్యాపకులు ప్రభాకర్,యాదయ్య, నవీన్, బాలరాజు, రామకృష్ణ, శ్రీనివాస్, ఉమేష్, శ్రీశైలం తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు

పెద్దకొత్తపల్లి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పెద్దకార్పాముల గ్రామం2003, 2004 జెడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్ పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థిని శంషాద్ బేగం కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉందని తెలుసుకొని వారికి తమ వంతుగా (22,500) రూపాయలను పూర్వ స్నేహితులు వారి కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా పెద్ద కార్పాముల గ్రామానికి చెందిన హరికుమార్ అనే మిత్రుడు అనారోగ్య కారణాల వల్ల ఇటీవల హైదరాబాదులో చికిత్స చేయించుకున్నాడు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు అందరూ కలిసి వారికి తోచిన సహాయాన్ని మొత్తం (20,000) వేల రూపాయలను వారి యొక్క కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కొల్లె ఈశ్వర్, పరుమల వినోద్ రెడ్డి, ఎండి కరీం,ఎండి సికిందర్, బుడుగు మల్లయ్య, తొండి రాములు, కృష్ణయ్య, రవికుమార్, వై.రాముడు, సుధాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇళ్లు ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి ఇంటికి ఐదు లక్షల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల మందికి ఇళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ద్వాక్రా మహిళా సంఘాలకు 9 కోట్లు మంజూరు చేశామని వాటి ద్వారా ఇళ్లు నిర్మించుకుంటారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా పేదవారి సంక్షేమ పథకాలు ఆగరాదని ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆనాడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా అనేకమంది రైతులకు మహిళా సంఘాలకు రుణాలు అందుతున్నాయని తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వంలో పేదలకు ఎలాంటి ఇళ్లు నిర్మించలేదని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు. అలాగే విద్య ప్రతి ఒక్కరికి అందాలని 22,500 కోట్లతో ప్రతి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ బి ఎం సంతోషి మాట్లాడుతూ 75 కోట్లతో మొదటి దశ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 560 పూర్తి చేశామని రెండవ విడత 715 ఏళ్ల నిర్మించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల... ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా ఎదురుచూసిన పేదల సొంత ఇంటి కల నెరవేరిందని మంత్రులకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో అలివేలు, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లహనుమంతు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలిశ్రీనివాసులు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న మంత్రి

ముసాపేట, సెప్టెంబరు6 ప్రభాతవార్త: మూసాపేట మండల కేంద్రంలో ఉప్పరి పల్లి ప్రమీలమ్మ కొత్త ఇల్లు ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు. వీరికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగ తం పలికారు. అనంతరం దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వంలో మూసాపేట్ మండల కేంద్రంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు 1966 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని మొదటి విడతలో ఇండ్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వస్తాయన్నారు. అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట, దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రాల్లో సబ్ రిజిస్టర్లు మంజూరు చేయాలని, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలని, మూసాపేట, కౌకుంట్ల, మదనపురం, అడ్డాకుల మండల కేంద్రాలకు మండల కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ మంత్రిని దేవరకద్ర నియోజకవర్గానికి ఎక్సైజ్ సర్కిల్ ఆఫీస్‌ను మంజూరు చేయాలని ఎక్సైజ్ మంత్రికి ప్రతిపాదనలు అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రులు ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన ప్రమీలమ్మ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను మంత్రి పొంగులేటి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డిలు అందజేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

10 లక్షల ఇళ్లు కట్టేవారని కానీ వారికి పేదల సంక్షేమం కంటే కమిషన్లే ముఖ్యమని కాళేశ్వరంకట్టారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... గత పాలకులు 10 సంవత్సరాల్లో 8లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన పెట్టిపోయారని,డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని ప్రజలకు మాట ఇచ్చి వందకు ఒకరిద్దరి మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక డైరీ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబం స్వంత ఇల్లు లేదు అని బాధపడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామనీ అన్నారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంజరిగిందనిఇందుకోసం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5.00 లక్షల చొప్పున రూ. 22,500 కోట్ల నిధులు మంజూరుచేయడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇంటి మంజూరులో గత పాలకుల మాదిరి ముఖం చూసి బొట్టు పెట్టలేదని, పార్టీలకతీతంగా అర్హులైన వారికి పారదర్శకంగా ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇంటి నిర్మాణానికి డబ్బుల ఇబ్బందులు లేకుండా ప్రతి సోమవారం ఇంటి నిర్మాణం స్థాయి చూసి డబ్బులు వేయడం జరుగుతుందన్నారు.గృహ నిర్మాణ శాఖ మంత్రి స్వయంగా ఫోన్ చేసి మీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు ఆలస్యం అవుతుంది అని అడుగువున్నారని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల సందర్భంగా వనపర్తి నియోజక వర్గంలో తూడి మేఘా రెడ్డిని గెలిపిస్తే వనపర్తి నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటా అని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం నియోజక అభివృద్ధి కొరకు ఇప్పటికే రూ. 1000 కోట్లు ఒకసారి మరోసారి 280 కోట్లు మంజూరు చేయగా పనులు

ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

పురోగతిలో ఉన్నట్లు తెలిపారు.అభివృద్ధి పరంగారాష్ట్రంలో పాలేరు నియోజకవర్గం తర్వాత అంతటి ప్రాధాన్యత వనపర్తి నియోజకవర్గానికి కల్పించాలని మంత్రిని కోరారు.ప్రాంతంలో గిరిజనులు అధికంగా ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు అదనంగా మంజూరు చేయాలనిమంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 6,127 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు.వాటిలో 3565 ఇళ్లకు మార్క్ అవుట్ ఇవ్వగా నేటి వరకు 180 చెత్తు లెవెల్ పూర్తి అయ్యాయని,150 ఇళ్లు రూఫ్ లెవెల్, 1220 బేస్మెంట్ లెవెల్ పూర్తి అయిమిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు.మంగంపల్లిలో ఈరోజు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు బట్టలు పెట్టగా స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి వ్యక్తిగత